తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
సోమవారం
15 డిసెంబర్ 2025
పేజీలు : 8



Follow :



## మిర్యాలగూడ డివిజన్‌లో ప్రశాంతంగా ముగిసిన రెండో విడత ఎన్నికలు



**○88.74 శాతం పోలైన ఓట్లు**

**○పోలింగ్ సరళిని పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్,జిల్లా కలెక్టర్ ఎస్పీలు**

**మిర్యాలగూడ, డిసెంబర్ 14,( జనంసాక్షి)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మిర్యాలగూడ డివిజన్లో ఆదివారం జరిగిన రెండో విడత పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు, ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణతో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. డివిజన్లోని 10 మండలాలలో 2,99,576 మంది ఓటర్లు ఉండగా, 2,65,852 ఓట్లు పోలయ్యాయి.మొత్తంగా 88.74 శాతం ఓట్లు పోలైనట్టు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తెలిపారు. మండలాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి. అడవిదేవులపల్లి మొత్తం ఓటర్లు 13,915 మంది ఉండగా 12,687 ఓట్లు పోలయ్యాయి 91.17 శాతం వోటింగ్ నమోదయింది. అనుముల మండలంలో 20,349 మంది ఓటర్లు ఉండగా 18,587 ఓట్లు పోలై 91.34 శాతం ఓటింగ్ నమోదయ్యింది. దామరచర్ల లో మొత్తం ఓటర్లు 40,314 మంది ఉండగా 35,898 ఓట్లు పోలై 89.05 శాతం ఓటింగ్ నమోదయింది. మాడుగుల పల్లి మండలంలో మొత్తం ఓటర్లు 24,212 మంది ఉండగా 22,357 ఓట్లు పోలై 92.34 శాతం ఓటింగ్ నమోదయింది. మిర్యాలగూడ మండలంలో మొత్తం ఓటర్లు 53,537 మంది ఉండగా 45,501 ఓట్లు పోలుకాగా,85.79 శాతం ఓటింగ్ నమోదయింది. నిడమానూరు మండలంలో మొత్తం ఓటర్లు 36,094 మంది ఉండగా 32,075 ఓట్లు పోలై 88.87 శాతం ఓటింగ్ నమోదయింది. పెద్దవూర మండలంలో మొత్తం ఓటర్లు 32,742 మంది ఉండగా 28,496 ఓట్లు పోలై 87.03 శాతం బోటింగ్ నమోదయింది. త్రిపురారం మండలంలో మొత్తం ఓటర్లు 31,763 మంది ఉండగా 28,496 ఓట్లు పోలై 88.54 శాతం ఓటింగ్ నమోదయింది. తిరుమలగిరి సాగర్ మండలంలో మొత్తం ఓటర్లు 26,082 మంది ఉండగా 23,276 ఓట్లు పోలుకాగా 89.24 శాతం ఓటింగ్ నమోదయింది. వేములపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 20,568 మంది ఉండగా 18,424 ఓట్లు పోలై 89.58 శాతం ఓటింగ్ నమోదయింది. డివిజన్ వ్యాప్తంగా



మొత్తంగా 88.74 శాతం ఓటింగ్ నమోదయింది. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ప్రజలు ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి తమ మిగతా4లో




**○పట్టించుకునే నాధుడే కరువు .. ○ దిక్కుతోచని స్ధితిలో పత్తి రైతు..**

**చండూరు డిసెంబర్ 14 (జనంసాక్షి)**
కేంద్ర ప్రభుత్వం దళారులను అరికట్టాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన కిసాన్ కపాస్ యాపు పత్తి ని పండించిన రైతు ఆ పత్తిని అమ్ముకోవడానికి కిసాన్ కపాస్ కష్టాలు తప్పడం లేదు. స్లాట్ బుకింగ్ చేసుకోవాలంటే కనీసం 15 రోజుల సమయం పడుతోంది. రోజూ ఉదయం లేవగానే రైతులు ఫోన్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవడం కోసం పడరాని తిప్పలు పడుతున్నారు. ఉదయం 8.10 ని”ములకు అందుబాటులో ఉంటున్నది. ఆ సమయం లో స్లాట్ దొరికితే అదృష్టంగా భావిస్తున్నారు. రోజుకు వేలాది మంది రైతులు ఎప్పుడు యాప్ లో స్లాట్ దొరుకుతుందోనని వేచి చూస్తున్నారు. సీ.సీ.ఐ రోజుకు ఎంత సేకరణ పరిమితం పెట్టుకుంటుందో అంత ఆన్ లైన్ లో బుకింగ్ కాగానే వెంటనే యాప్‌ను మూసి వేస్తున్నారు. ఆ రోజు స్లాట్ దొరకని రైతులు మరుసటి రోజు ప్రయత్నం చేయడం నెల రోజులు పాటు వేచి చూసినా... స్లాట్ బుక్ అయ్యే మార్గం కనబడటం లేదు. పత్తి పండించడం ఒక కష్టమైతే.. పంటను అమ్ముకోవడం ఒక సవాలు మారుతోంది. ఈ క్రమంలో కొందరు రైతులు పత్తి పంటను ఎందుకు పండించామా? అని తలలు పట్టుకుంటున్నారు. రానున్న రోజుల్లో పత్తిని తగ్గించి ఇతర ప్రత్యామ్నాయ పంటలు వేయడం ఉత్తమమనే ఆలోచనకు వస్తున్నారు. అదే దళారులు పత్తిని అమ్ముకోవాలంటే రెండు మూడు రోజుల్లోనే పూర్తవుతోంది. చేసేదేమీలేక దళారులకు పత్తిని అమ్ముకోవాల్సిన అవసరం వస్తోంది. దళారులు పత్తి నాణ్యత లేదని సాకులు పెడుతూ... క్వింటాకు రూ.6,000వేలకే కొనుగోలు చేస్తున్నారు. అదే పత్తిని వారం రోజుల తరువాత దళారులు సమీపంలోని కొనుగోలు కేంద్రం వద్ద రూ.8,110కు అమ్ముకుంటున్నారు. కొందరు రైతులు ఎక్కువ పత్తి పండిస్తే స్థానికంగా ఉండే వ్యవసాయ అధికారిని కలిసి తమకు ఎకరానికి 10 క్వింటాళ్లకుపైగా పత్తి పండినట్లు దరఖాస్తు పెట్టుకోవాలి. అధికారులు వ్యవసాయ భూమి వద్దకు మిగతా 2లో



## అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

**బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి డిల్లీ మాధవరెడ్డి**

**చౌటుప్పల్ డిసెంబర్ 14(జనంసాక్షి)**
స్వాములవారి లింగోటం గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన ఉంగరం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని బిజెపి,సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఢిల్లీ మాధవరెడ్డి గ్రామ ప్రజలను కోరారు.ఆదివారం గ్రామంలో అన్ని వార్డులు తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం తనకు ఒక అవకాశం ఇవ్వాలని,గ్రామ అభివృద్ధి నా లక్ష్యం అని పనిచేసి చూపించడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు.ఈనెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గ్రామంలో ఇంటింటి ప్రచారంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజల సమస్యలు పరిష్కారం మొదటి కర్తవ్యం అన్నారు.మీరు వేసే ఓటు గ్రామ అభివృద్ధికి లింగోటం భవిష్యత్తుకు అని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రజలకు అండగా ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడుతన్నారు. సమస్య ఏదైనా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆపద సంపదలో గ్రామస్తులందరికీ చేదోడు వాదోడుగా ఉంటానన్నారు.గ్రామంలోని నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు,అందించడంలో ముందు ఉంటానని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన పింఛన్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.స్థానికంగా ఉంటూ డ్రైనేజీ,వీధిలైట్లు,త్రాగు నీటితో పాటు స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

# కొండమల్లేపల్లి గ్రామానికి సేవ చేద్దామని సర్పంచుగా పోటీ

## గతంలో గ్రామానికి ఏ పదవి లేకున్నా సేవలందించా

## స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కోట్ల జగదీష్ పటేల్



**కొండమల్లేపల్లి, డిసెంబర్ 14 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి గ్రామానికి సేవ చేద్దామని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కోట్ల జగదీష్ పటేల్ అన్నారు. గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి లేడి పర్సు గుర్తుపై మీ విలువైన ఓటు వేయాలని ప్రజలను కోరారు. గతంలో తనకి ఏ పదవి లేకున్నా కొండమల్లేపల్లి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తిగా సహకరించానన్నారు. ప్రజలు సహకరించి ఆశీర్వదిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకువెళ్తానన్నారు. స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కోట్ల జగదీష్ పటేల్ మహిళలు, వృద్ధులు, యువత, ఓటర్లతో కలిసి సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆదివారం గ్రామంలోని గడప గడపకు తిరుగుతూ లేడి పర్సు గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. గ్రామంలోని మహిళలు, అన్ని వర్గాల ప్రజలు యువత కోట్ల జగదీష్ పటేల్ ప్రచారంలో పాల్గొంటూ ఆదరిస్తున్నారు. ఈ సందర్భంగా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కోట్ల జగదీష్ పటేల్ మాట్లాడుతూ కొండమల్లేపల్లి గ్రామంలోని అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక తయారు చేసినట్లు తెలిపారు. గెలుపొందగానే గ్రామంలోని సమస్యలు ఒక్కొక్కటిగా పూర్తి చేస్తానని అన్నారు. ప్రజల సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి సర్పంచ్ అయితే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామంలో డ్రైనేజీ, సిసి రోడ్డు, విద్యుత్ దీపాలు, త్రాగునీరు అందిస్తామని తెలిపారు. ప్రజలు ఆశీర్వదిస్తే కొండమల్లేపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మార్చేందుకు కృషి చేస్తానని ప్రజల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటామని అన్నారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ మీ సేవకుడిగా పని చేస్తూ అభివృద్ధి బాటలో ముందుంటానని అన్నారు. నేను ఇస్తున్న హామీలు పూర్తిగా నెరవేరుస్తానని ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలోని మహిళలు, వివిధ సంఘాల ముఖ్య నాయకులు, యువత, బహుజన సంఘాలు నా గెలుపుకు ముందుకు వచ్చి స్వాగతిస్తున్నందుకు పేరుపేరునా అందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని అన్నారు. మీ ఇంట్లో కొడుకుగా నన్ను ఆదరించి అధిక మెజార్టీతో లేడి పర్సు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెండ్లిపాకుల, కొండమల్లేపల్లి, కేశ్య తండా గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని కార్యకర్తలు నేతలు సమన్వయంతో కలిసి పని చేయాలని ఆయన కోరారు. కేసీఆర్ నేతృత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి గ్రామస్తులకు వివరించి చైతన్యపరచాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం మనదే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కొండమల్లేపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెనగాని శివను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య యాదవ్, కేసాని లింగారెడ్డి, రమావత్ దస్రు నాయక్, పెద్దిశెట్టి సత్యనారాయణ, ముడిగ శేఖర్ యాదవ్, దాచేపల్లి నరేందర్, బండి గిరి, చనగాని గణేష్, బోడ కుమార్, ఎట్టెల్లి రాంబాబు, పిల్లి పరమేష్, నెతళ్ళ ఎల్లయ్య, బట్టు కొండల్, తదితరులు పాల్గొన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**



# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలదారల ఇరుముడి మహోత్సవం







**మణుగూరు డిసెంబర్ 14 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ నీలకంఠేశ్వర స్వామివారి ఆలయ ఆవరణలో గల శివాలయం పీఠం గురుస్వామి సత్తు యాకయ్య ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారుల ఇరుముడి మహోత్సవాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా నిత్య పూజలో భాగంగా అగ్రగామి గణపతి, షణ్ముఖ, అలంకార ప్రియునికి అష్టోత్తర శత నామావళి నామాలతో యాకయ్య గురుస్వామి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కన్నె స్వాములతో మొదలుకొని గురుస్వాముల వరకు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప మాలదారుల బంధుమిత్రులతో స్వామియే శరణం అయ్యప్ప అంటూ నామస్మరణతో శివాలయం ఆలయం మారుమ్రోగింది. ఇరుముడి మహోత్సవాన్ని తిలకించేందుకు పట్టణ ప్రముఖులు, మణుగూరు ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పిండిగ వెంకట్, మార్తి శ్రీనివాస్ హాజరై అయ్యప్ప స్వాము లకు పూలమాలలు వేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. శివాలయం పీఠం లో 50 రోజుల పాటు నియమ నిష్ఠలతో ఎంతో భక్తి శ్రద్ధలతో గురుస్వామి ఆధ్వర్యంలో 40 మంది అయ్యప్ప దీక్షలకు పూనుకొని మండల కాలం పూజలందుకున్నారు. ఇరుముడి కార్యక్రమం ముగిసిన అనంతరం మాలదారులు ఇరుముడిని నెత్తిన పెట్టుకొని శివాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి నెయ్యాభిషేక ప్రియుడిని దర్శించుకునేందుకు శబరిమల బయలు దేరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మరెడ్ల విద్యాసాగర్ రెడ్డి, నూ తలపాటి నాగేశ్వరరావు, బోడ బాలాజీ, పెరు స్వాములు అనుమాండ్ల నరేంద్ర రెడ్డి, కనుకు రమేష్, గద, గంట, కత్తి, కన్నె స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతుల ఆక్రందన..

వచ్చి పంట వేసినట్లు ధ్రువీకరణ చేయాలి.వ్యవసాయ శాఖ అధికారి పరిశీలన చేసిన తర్వాత ఆన్ లైన్ వివరాలు పెట్టే వరకు వేచిచూడాలి. ఫోన్ వాడటం రాని రైతులు మాత్రం నానా తిప్పలు పడుతున్నారు. దళారీ వ్యవస్థను అరికడుతామని గొప్పలు చెప్పిన కేంద్ర ప్రభుత్వం వారిని యాప్ ద్వారా మరింత ప్రోత్సహిస్తున్నట్లు ఉందని రైతులు ఆరోపిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది దళారులను అరికట్టాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన కిసాన్ కపాస్ యాపు ను రోజుకు కనీసం గంట నుంచి రెండు గంటలు అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు. కొన్ని నిమిషాలు మాత్రమే ఉంటే ఏవిధంగా స్లాట్ నమోదు చేసుకుంటారని రైతులు ప్రశ్నిస్తున్నారు. సీ.సీ.ఐ పెట్టిన సమయంలో దళారులకు మాత్రమే స్లాట్ బుక్ అవుతోంది. నిజమైన రైతులకు దొరకడం లేదు. ప్రభుత్వం గంట నుంచి రెండు గంటల పాటు యాప్ ను అందుబాటులో ఉంచితే రైతులు తమకు వీలున్న రోజు విక్రయానికి నిర్ణయించుకుంటారని రైతు సంఘాలు చెబుతున్నాయి.

## చంపల్లి మండలంలో ప్రశాంతంగా ముగిసిన గ్రామపంచాయతీ ఎన్నికలు

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 14 (జనం సాక్షి):** మండలంలోని మొత్తం 21 గ్రామపంచాయతీలకు జరిగిన ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు తీసుకున్న కట్టుదిట్టమైన భద్రతా చర్యలతో పోలింగ్ సజావుగా కొనసాగింది. మండలవ్యాప్తంగా ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో మొత్తం 26,921 ఓట్లు ఉండగా, వాటిలో 25,037 ఓట్లు నమోదయ్యాయి. ఈ ఎన్నికల్లో దంతూర్ గ్రామపంచాయతీలో అత్యధికంగా 95.47 శాతం పోలింగ్ నమోదు కాగా, శివారెడ్డి గూడెం గ్రామపంచాయతీలో అత్యల్పంగా 85.76 శాతం పోలింగ్ నమోదైంది. గ్రామీణ ప్రజల్లో పెరుగుతున్న చైతన్యం, ప్రజాస్వామ్యంపై ఉన్న విశ్వాసాన్ని ఈ భారీ ఓటింగ్ శాతం ప్రతిబింబిస్తోందని అధికారులు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో ఓటర్లు, ఎన్నికల సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

## సర్పంచ్ అభ్యర్థి సతీమణి పసునూరి రష్మిక రెడ్డి



**కొండమల్లేపల్లి, డిసెంబర్ 14 (జనంసాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ పార్టీలు బలపర్చిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులను మంచి మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొండమల్లేపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డి సతీమణి పసునూరి రష్మిక రెడ్డి ఓటర్ మహాశయులను కోరారు. ఆదివారం ఆమె తొమ్మిదో వార్డు అభ్యర్థి సిలువేరు శ్రీధర్ తరుపున కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పసునూరి రష్మిక రెడ్డి ప్రచారంలో మహిళలు హారతులతో స్వాగతం పలికారు. అనంతరం నుదుటిపై బొట్టు పెట్టి ఆత్మీయంగా పలకరిస్తూ ప్రజల యువ క్షేమంగా తెలుసుకుంటూ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించు కుంటే గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండేళ్లలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నదని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదిస్తే భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని అన్నారు. సర్పంచ్ అభ్యర్థి టీవీ రిమోట్ గుర్తు, తొమ్మిదో వార్డు అభ్యర్థి స్టూల్ గుర్తులపై మీ అమూల్యమైన ఓటును వేసి భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి నాంది పలకాలని 9వ వార్డు ఓటర్ మహాశయులకు సవినయంగా విజ్ఞప్తి చేశారు. వారివెంట తొమ్మిదో వార్డు అభ్యర్థి సిలువేరు శ్రీధర్, మాజీ ఉపసర్పంచ్ చుండూరు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లు నందినిని కలిసిన నూతన సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు



**చింతకాని, (జనంసాక్షి):**
వందనం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ఆవుల నాగేశ్వరరావు, గ్రామ ఉపసర్పంచ్ అమర్లపూడి శ్రీను తో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని మధిరలోని భట్టి క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా వందనం గ్రామ సర్పం చిగా ఎన్నికైన ఆవుల నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ గా ఎన్నికైన అమర్లపూడి శ్రీను, వార్డు సభ్యులు పొన్నం రాణి, లకావత్ సత్య నారాయణ, ఆవుల నాగమణి, ఆవుల హరీష్ లకు భట్టి విక్రమార్క సతీమణి మల్లునందిని శు భాకాంక్షలు తెలిపి అభినందించారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని సూచించారు. భట్టి విక్రమార్క సారధ్యంలో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని, తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్య క్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సంజీవరెడ్డి, నాయకులు కంసాని శంకర్రావు, గోరక వెంకటరెడ్డి, పొన్నం శంకర్రావు, ఆవుల మంగయ్య, మిట్టపల్లి కొండలరావు, లకావత్ రామకృష్ణ, ఊరు రాజేష్, గరిడేపల్లి నాగేశ్వరరావు, ఉసికల స్టాలిన్, షేక్ పాషా, నారపోగు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



**వందనం చరిత్రలో రెండోసారి..**
చింతకాని మండలం వందనం గ్రామం చరిత్రలో ఒకే వ్యక్తి రెండుసార్లు సర్పంచ్ గా ఎన్నికవడం ఇదే తొలిసారి. గతంలో ఎన్నడూ ఈ పరిస్థితి లేదు. అలాంటి సాంప్రదాయాన్నీ పారదోలుతూ ఆవుల నాగేశ్వరరావు సర్పంచ్ గా రెండోసారి ఎన్నికై చరిత్ర సృష్టించారు. వందనం రాజకీయాల్లో ఎవరికి సాధ్యం కానీ నూతన అధ్యాయాన్ని సుసాధ్యం చేసి చూపించాడు. గతంలో ఆయన పనిచేసిన కాలంలో వందనం గ్రామంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో గ్రామ పాలన పగ్గాలు చేపట్టారు. దీంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం ఉరకలేసింది. గ్రామంలో కోలాహలం నెలకొంది. గతంలో మాదిరిగానే ఆవుల నాగేశ్వరరావు హాయంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## విద్యార్థులకు 3500 రూపాయల విలువగల పరీక్ష ప్యాడులు, పెన్నుల పంపిణీ

**తుంగతుర్తి డిసెంబర్ 14(జనంసాక్షి)**
తన తండ్రి గుడిపాటి ఫకీరు వర్ధంతి సందర్భంగా కుమారుడు ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్, తుంగతుర్తి పిఏసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు పదవ తరగతి విద్యార్థులకు 3500 రూపాయల విలువగల పరీక్ష ప్యాడులు, పెన్నులు, పెన్సిల్లు, అందజేశారు ఈ వేరకు ఆదివారం స్వగ్రామం వెలుగు పెల్లిలో విద్యార్థులకు అందజేసి విద్యార్థులు వార్షిక పరీక్షలు వస్తున్న దృష్ట్యా కష్టపడి చదవాలని సూచించారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు గౌడుగు అబ్బయ్య , ఫకీరు మనవడు ధర్మారపు సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డ్ మెంబర్స్ కు సన్మానం

**భద్రాచలం డిసెంబర్ 14 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో విజయదుందుభి మోగించిన సర్పంచ్ పూనెం కృష్ణ, 1వ వార్డు మెంబర్ చెంచు సుబ్బారావు, 2వ వార్డ్ మెంబర్ బంబోతుల రాజీవ్, 3వ వార్డ్ మెంబర్ బొంత రమణ 10వ వార్డ్ మెంబర్ నిట్టా రాజు లను భారీ మెజారిటీతో గెలిపించు కున్న ముదిరాజ్ బజార్ ప్రజలు ఘనంగా శాలువాలతో సన్మానించి, ప్రమాణ స్వీకారం అనంతరం కాలనీలో ఉన్న సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి, సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, సీనియర్ నాయకులు దొడ్డిపట్ల సత్య లింగం, చింతాడి చిట్టిబాబు, నర్ర రాము, భీమవరపు వెంకటరెడ్డి, భద్రాచలం హోటల్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి బత్తుల కృష్ణారెడ్డి, రాగం సుధాకర్, దొనకొండ ప్రసన్న, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గంగాభవాని అమ్మవారి

# సంప్రోక్షణ మహోత్సవం..



**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
నేరేడుచర్లలోని శ్రీ గంగాభవాని అమ్మవారి సంప్రోక్షణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు.లింగాల వేద పండితులు బ్రహ్మర్షి ఇరువంటి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తోరణ సేవ గణపతి పూజ,పుణ్యాహ వాచనం,పంచగవ్య, ప్రాసన, రక్షాబంధన, మండప వాహన,అమ్మ వారికి, విశేష ద్రవ్యాలతో అభిషేకం, మహా నివేదన,మహా పూర్ణాహుతి,ప్రసాద వితరణ, కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.భక్తులు అమ్మవారికి అభిషేకం, కుంకుమభిషేకం,పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కుంభం సీతారాంరెడ్డి, కసిరెడ్డి మాధవరెడ్డి, ఆటో నాగయ్య, కసిరెడ్డి రాంరెడ్డి, దొంతిరెడ్డి వెంకట రమణ రెడ్డి, యారవ సురేష్, మల్లారెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, కొణతం సీతారాంరెడ్డి, భగవంత రెడ్డి, సైదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటరామయ్య, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తా

## ఎస్ లింగోటం 6వ వార్డు అభ్యర్థి బాతరాజు ధనుంజయ



**చౌటుప్పల్ డిసెంబర్ 14(జనం సాక్షి )**
వార్డు సమగ్ర అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానని స్వాములవారి లింగోటం గ్రామ 6వ వార్డు బిఆర్ఎస్,సిపిఎం బలపర్చిన బిజెపి పార్టీ అభ్యర్థి బాతరాజు ధనుంజయ అన్నారు. ఆదివారం వార్డులో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గౌను గుర్తుకు ఓటు వేసి,భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.వార్డులోని ప్రధాన కూడళ్లలో భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. పారిశుద్ధ్యం కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు,వార్డు అంతటా వీధిలైట్ల ఏర్పాటు, వార్డులో పచ్చదనం, పరిశుభ్రతకు కృషి చేస్తానని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, మంచినీటి సరఫరాకు ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. స్థానిక పరిశ్రమల్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## పున్న కైలాష్ నేతను ఘనంగా సన్మానించిన : కురుపాటి గణేష్



**చండూరు డిసెంబర్ 14 (జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గా నియమితులైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఉద్యమించిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకులు,బడుగు బలహీన వర్గాల మునుగోడు నియోజకవర్గ బీ సీ నేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పున్న కైలాష్ నేత ను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు (ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు) కురుపాటి గణేష్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందచేసి శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పున్న కైలాష్ నేతను నియమించిందున కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి,తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా అధ్యక్షులు బోడ స్వామి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలవర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

### సారపాక గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో

# అధికారులు అధికార దుర్వినియోగం..

- ❍ నిత్యం ప్రజా క్షేత్రంలోనే ఉంటా..
- ❍ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి..
- ❍ మాజీ సర్పంచ్ ధరావత్ చందునాయక్..



బూర్గంపహాడ్ డిసెంబర్ 14 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణలో అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడినారని సారపాక మాజీ సర్పంచ్, సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన ధరావత్ చందునాయక్ ఆరోపించారు. ఆదివారం స్థానిక వాసవి కళ్యాణ మండలంలో విలేకరల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన జరిగిన సారపాక గ్రామ పంచాయితీ ఎన్నికలలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ప్రవర్తించి, మధ్యాహ్నం 1 గంటకు ఎన్నికలు ఓటింగ్ అయిపోయాక అభ్యర్థులను, కానీ పోలింగ్ ఏజెంటులను కానీ పిలవకుండా బాక్సులకు సీలు వేయకుండా, సుమారు మధ్యాహ్నం 5గంటల వరకు ఓటింగ్ బాక్సను పోలింగ్ బూత్లలో ఉంచి, కనీసం వాటిని స్ట్రాంగ్ రూమ్లలో కూడా భద్రపరచలేదని ఆరోపించారు. ఐటిసి కళాభారతిలో పెట్టి అభ్యర్థుల సమక్షంలో బాక్సను తేరవకుండా ముందుగానే బాక్సను హాల్ లో ఉంచారని, వార్డు సభ్యుల ఓటింగ్ కౌటింగ్ లో ఒక్కో వార్డులో 50 నుండి 125 వరకు స్వస్తిక్ ఓటు ముద్ర వేయని ఖాళీ పేపర్లు బాక్స్ లో పడేశారని, ఇలా ఖాళీ బ్యాలెట్ సంఖ్య సుమారు 2950 వరకు వున్నాయని అన్ని వార్డులు కలిపి అని ఆరోపించారు. దీన్ని బట్టి సర్పంచ్ ఓట్లను వేసుకొని, ఖాళీ వార్డు సభ్యుల బ్యాలెట్ల ను బాక్స్ పడేశారని ఆరోపించారు. ఇలా 36 బూత్లలో జరిగిందని, బ్యాలెట్ సీరియల్ నంబర్ను పాటించమని అడిగిన కూడా రిటర్నింగ్ అధికారి స్పండ్ చలేదన్నారు. దీనిపై జిల్లా సబ్ డివిజనల్ ఎన్నికల అధికారి ఫిర్యాదుకు చేసి, పూర్తివివరాలను వారికి అందించామని, దీనిపై న్యాయ పోరాటం విషయంలో ఎక్కడ రాజీ పడను అని తెలిపారు. ఇక నుండి నిత్యం ప్రజలతో వుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఇంటి దగ్గర, బంక్ దగ్గర వుంటానని గ్రామ ప్రజలకు తెలుపుతున్నానని అన్నారు. అదే విధంగా ఐటిసి కంపెనీలో జరుగుతున్న శ్రమ దోపిడీని అరికట్టడానికి ఈ నెలలో సుమారు 3నుండి 4 వేల మందితో యువకుల కోసం మీటింగ్ పెట్టి కంపెనీలో వ్యాపారంగా మారిని క్యాజువల్ నియమకం, పర్మినెంట్ పోస్టులతో జరుగుతున్న వేలాపాటల విషయంలో ప్రజలలో చైతన్యాన్ని తెచ్చి కంపెనీని ప్రక్షాళన చేసి పేద ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండా ఉపాధి అవకాశాలు దక్కేలాగా కృషి చేస్తానని స్పష్టం చేశారు. త్వరలో అందరు గ్రామ పంచాయితీలో ఇంటి నెంబర్లు లేని వాళ్ళు పంచాయితీ కార్యదర్శికి దరఖాస్తులు ఇచ్చి రశీదు తీసుకోవాలని, ఎవనికి ఎటువంటి డబ్బులు ఇవ్వకూడదని, ఎవరైనా వాటి విషయం లో డబ్బులు అడిగితే ఏసీబీ అధికారులను సంప్రదించాలని పిలుపునిచ్చారు. వారం రోజుల్లో ఇంటి నెంబర్లు కేటాయింపు జరగకపోతే దరఖాస్తులు పెట్టిన వాళ్ళు అందరు తనకు వచ్చి కలిస్తే, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వేల మందికి ఇంటి పన్నులు ఇచ్చేలా నేను కృషి చేస్తానని అన్నారు. గ్రామ పంచాయితీ లో దరఖాస్తు చేసిన తర్వాత ఏ సమస్య పరిష్కారం కాకపోయిన నేరుగా తనకు వచ్చి కలవాలని తెలిపారు. ప్రజాక్షేత్రంలో వుండి ఎటువంటి రూపాయి పూద ప్రజలు ఖర్చు చేయకుండా వారికి నేరుగా పని జరిగేలాగా ప్రతి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తానని అన్నారు. తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.




## పాలకవర్గ పార్టీలను ఓడించండి

## న్యూ డెమోక్రసీ అభ్యర్థిని గెలిపించండి

**గుండాల, డిసెంబరు 14 (జనంసాక్షి)**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో పాలకవర్గ పార్టీలను ఓడించి, న్యూడెమోక్రసి పార్టీ -అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టి నాయకులు రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, మాజీ ఎంపీపీ ముక్తి సత్యం పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం న్యూడెమోక్రసి అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అభ్యర్థి కోరం సీతారాములు గత ఐదేళ్ల కాలంలో అన్ని పార్టీలను కలుపుకుని పోయాడని. అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తీసుకవచ్చాడని గుర్తు చేశారు. తిరిగి ఈ సారి సర్పంచ్ ఎన్నికల్లో నిలబడ్డానని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తుడుందెబ్బ, ఆదివాసీ సంక్షేమ పరిషత్, బీఆర్ఎస్, సీపీఎం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మద్దతుగా నిలిచారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాసారపు వెంకన్న, అరెం నరేష్ కోరం సీతారాములు, మానాల ఉపెందర్, పర్శిక రవి, మంగన్న పెంటన్న, కొడెం వెంకటేశ్వర్లు, నాగపోయిన చంద్రయ్య. తోలెం గోపి, పూనెం శ్రీను. తెల్లం బాస్కర్, ఈసం పాపారావు తదితరులు పాల్గొన్నారు.



## భీమనపల్లి గ్రామ సర్పంచ్‌గా కర్నాటి వరలక్ష్మి పాండు ఘన విజయం

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 14 (జనం సాక్షి):**

భీమనపల్లి గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కర్నాటి వరలక్ష్మి పాండు 4 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో స్వల్ప మెజారిటీతో ఆమె విజయం ఖరారైంది. ఫలితంపై అనుమానాలతో ప్రత్యర్థులు రీకౌంటింగ్‌కు కోరగా, అధికారులు మళ్లీ ఓట్ల లెక్కింపు నిర్వహించి అదే ఫలితాన్ని నిర్ధారించారు. ఈ సందర్భంగా కర్నాటి వరలక్ష్మి పాండు మాట్లాడుతూ ఇది తన వ్యక్తిగత విజయం కాదని, గ్రామ ప్రజల నమ్మకానికి ప్రతీకగా వచ్చిన ప్రజల విజయమని అభివర్ణించారు. తనను సర్పంచ్‌గా ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధినే తన ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తానని స్పష్టం చేశారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనపై విశ్వాసం ఉంచిన ప్రజల ఆశలను నెరవేర్చేందుకు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## మిర్యాలగూడ డివిజన్‌లో ప్రశాంతంగా ముగిసిన రెండో విడత ఎన్నికలు

ఓటు హక్కును వినియోగించుకున్నారు. వికలాంగులు వృద్ధులు సైతం వీల్ చైర్లపై వచ్చి తమ ఓటును వినియోగించుకొని స్ఫూర్తిని చాటారు.

**అధికారుల పరిశీలన:**

మిర్యాలగూడ డివిజన్లో ఓటింగ్ సరళిని జిల్లా ఎన్నికల అబ్జర్వర్, ఐఏఎస్ అధికారిణి కొర్ర లక్ష్మి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ లు పరిశీలించారు. ఓటింగ్ సరళి, అధికారుల పనితీరు క్షుణ్ణంగా పరిశీలించారు. పలువురు ఓటర్లతో ముచ్చటించారు. ఓటుకు వచ్చేటప్పుడు గుర్తింపు కార్డుల ఆవశ్యకతను వివరించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన దామరచర్ల స్టేజ్ టు ఆర్ వో ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆమెకు షోకాజ్ నోటీస్ అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఓట్ల లెక్కింపులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ సబ్ డివిజన్లోని అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మొత్తానికి మిర్యాలగూడ డివిజన్లో రెండో విడత పోలింగ్ ప్రక్రియ విజయవంతంగా ముగిసిపోగా కౌంటింగ్ కొనసాగుతుంది.







## ఆర్థిక సహాయం అందజేత..

## కొనసాగుతున్న నర్సిరెడ్డి సేవలు

**మర్రిగూడ, డిసెంబర్ 14 (జనం సాక్షి)**

మర్రిగూడ మండలం లోని యరగండ్లపల్లి గ్రామములో మాజీ ఉపసర్పంచ్ గార్లపాటి యధయ్య తండ్రి గార్లపాటి ముత్తయ్య అనారోగ్యముతో బాధపడుతూ ఆదివారం ఉదయం మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న పులిమామిడి నర్సిరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి 10.000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమం లో యరగండ్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.



## గార్లపాటి యాదయ్యకు సర్పంచ్ సంతోష్ యాదవ్ పరామర్శ

**మర్రిగూడ, డిసెంబర్ 14 (జనంసాక్షి)**
మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ గార్లపాటి యాదయ్య తండ్రి ముత్తయ్య ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారాల కొరకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ముత్తయ్య మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సానుభూతి వ్యక్తపరచిన ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగించాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు.ఆయన వెంట వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## భీమనపల్లి గ్రామ సర్పంచ్‌గా కర్నాటి వరలక్ష్మి పాండు ఘన విజయం

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 14 (జనంసాక్షి):**
భీమనపల్లి గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కర్నాటి వరలక్ష్మి పాండు 4 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో స్వల్ప మెజారిటీతో ఆమె విజయం ఖరారైంది. ఫలితంపై అనుమానాలతో ప్రత్యర్థులు రీకౌంటింగ్‌కు కోరగా, అధికారులు మళ్లీ ఓట్ల లెక్కింపు నిర్వహించి అదే ఫలితాన్ని నిర్ధారించారు. ఈ సందర్భంగా కర్నాటి వరలక్ష్మి పాండు మాట్లాడుతూ ఇది తన వ్యక్తిగత విజయం కాదని, గ్రామ ప్రజల నమ్మకానికి ప్రతీకగా వచ్చిన ప్రజల విజయమని అభివర్ణించారు. తనను సర్పంచ్‌గా ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధినే తన ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తానని స్పష్టం చేశారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనపై విశ్వాసం ఉంచిన ప్రజల ఆశలను నెరవేర్చేందుకు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## ఆశీర్వదించి అండగా నిలబడి ఓట్లు వేయండి

# ఆదర్శ గ్రామంగా పేరువంచను అభివృద్ధి చేస్తా

### ○స్వతంత్ర అభ్యర్థి కీసర నిర్మల మోహన్ రెడ్డి





**కల్లూరు డిసెంబర్ 14(జనంసాక్షి)**
నమ్ముకున్న పార్టీ అవకాశం ఇవ్వకపోయినా, ప్రజల ఆశీర్వాదంతో వారి యొక్క ప్రోత్బలంతో మొక్కవోని దీక్షతో ప్రజాసేవ చేయాలనే సంకల్పం, గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే ఆకాంక్ష తో స్వతంత్ర అభ్యర్థిగా తాను పేరువంచ పంచాయతీ సర్పంచి పదవికి పోటీ చేస్తున్నానని ప్రజలంతా తనకు అండగా నిలబడి ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి కిసర నిర్మల మోహన్ రెడ్డి గ్రామంలో తమ అనుచరులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె వారి స్వగృహంలో మాట్లాడుతూ గ్రామ ప్రజలప్రోద్బలంతోనే స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ పదవికి, తమ అనుచరులు వార్డు సభ్యులుగా పోటీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాలకు వచ్చినట్లు తెలిపారు.. గ్రామ సర్పంచ్ గా ఎన్నిక అయిన తర్వాత గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా కత్తెర గుర్తుతో ప్రజలముందుకు వస్తున్నానని ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధికమైన మెజార్టీతో గెలిపించాలని కోరారు. రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి ప్రోత్సాహం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సహకారం ఉంటుందని ఆశాబావం వ్యక్తం చేశారు. . మీరు మంచి మనసుతో చేసిన పనులను ఓటు రూపంలో మీ రుణము తీర్చుకోవాలని పోటీ చేయాలని గ్రామ ప్రజల ఒత్తిడితో అభివృద్ధి లక్ష్యంగా గ్రామ ప్రజల క్షేమం కోసమే సర్పంచ్ బరిలో ఉన్నామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రిటైర్డ్ ఉపాధ్యాయులు కీసర మోహన్ రెడ్డి అన్నారు. 1983 లో టిడిపి వీరాభిమానిగా ఉన్నానని 2014 సంవత్సరములో నా సతీమణి నిర్మల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి పేరువంచ ఎంపీటీసీగా పోటీ చేసి ఓటమి చెందినట్లు తెలిపారు. నాటి నుండి నేటి వరకు రాజకీయాలలో ఉంటూ ప్రజల వెన్నంటే ఉండి పనిచేశామని అన్నారు. ప్రజలకు సేవచేయాలనే ఉద్దేశంతోనే తమను రాజకీయాలలోకి ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీసుకొచ్చారని అన్నారని వారుతెలిపారు. ఆయన సూచనలు ఆదేశాలతో సత్తుపల్లి శాసనసభ్యులుగా పోటీ చేసిన డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయంకోసం విశేషమైన కృషి చేశానని అన్నారు. గ్రామములో ప్రజల పూర్తి మద్దతు నాకే ఉందని ఏ సర్వేలో చూసిన నా గెలుపు నల్లేరు మీద నడకేనని ప్రజలంటున్నారని తెలిపారు. గ్రామం అభివృద్ధికి గత రెండు సంవత్సరాలుగా తాము ఎంతో సేవ చేశామని ప్రభుత్వము ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించడంలో తాము ఎంతో కృషి చేశామని తెలిపారు. నిబత్తత కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది వారి భవిష్యత్తుకు పునాదులు వేశానని పేర్కొన్నారు. రిటైర్మెంట్ తర్వాత గ్రామ ప్రజలకు , పంచాయతీ అభివృద్ధికి పాటుపడాలని లక్ష్యంతో సర్పంచ్ గా ఎన్నికల్లో పోటీ చేస్తూ ముందుకు కొనసాగుతున్నామని తెలిపారు. రెండు సంవత్సరాలుగా శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారంతో గ్రామంలో ఎంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. గ్రామంలో ప్రజల యొక్క వ్యక్తిగత అభిమానంతో పాటు నేను చేసిన పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు తోడైతే గెలుపు సునయాసనముగా ఉంటుందని తెలిపారు. గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు విజ్ఞత తో ఆలోచించి గ్రామ అభివృద్ధి కోసం స్వతంత్ర అభ్యర్థి అయిన కీసరి నిర్మల మోహన్ రెడ్డి ఎన్నికల కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## సర్పంచి ఎన్నికల ప్రచారంలో వ్యూహాత్మకంగా చాప కింద నీరులా దూసుకుపోతున్న కొండపల్లి బ్రదర్స్



**కల్లూరు డిసెంబర్ 14 (జనంసాక్షి)**
పేరువంచ పంచాయతీ ఎన్నికల్లో కేవలం సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాజకీయ అనుభవం కలిగిన కొండపల్లి శ్రీనివాసరావు,(వాసు) తన సోదరుడు కొండపల్లి రాధాకృష్ణతో పాటు తన అనుచరులతో కలిసి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ గెలుపే లక్ష్యంగా చాప కింద నీరులా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ దూసుకుపోతున్నారు. దశాబ్దాలుగా రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం నుంచి వారసత్వంగా కొండపల్లి బ్రదర్స్ గ్రామంలో రాజకీయాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో ముందుండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ వచ్చారు. పేరువంచ సర్పంచ్ పదవి ఓసి జనరల్ కావడంతో ఆది నుంచి జలగం కుటుంబానికి విధేయుడుగా ఉన్న కొండపల్లి శ్రీనివాసరావు (వాసు) స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లోపోటీ చేస్తున్నారు. ఇటీవల జరిగిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియ సందర్భంగా భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి కోలాహలంగా నామినేషన్ దాఖలు చేసిన కొండపల్లి శ్రీనివాస్ పూర్తిస్థాయి ప్యానల్ వేయకుండా కేవలం సర్పంచ్ పదవికి మాత్రమే పోటీ చేయటంతో ప్రత్యర్థి వర్గాలు కంగుతిన్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీలో ఒకరు పార్టీ క్యాండెట్ గా మరొకరు రెబల్ స్వతంత్ర అభ్యర్థిగా ఇద్దరు అభ్యర్థులు సర్పంచులుగా పోటీ చేస్తూ వారి అనుచరులను వార్డు సభ్యులుగా రంగంలోకి దించారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్, అదేవిధంగా వార్డు సభ్యులు ప్యానల్ వేయడం జరిగింది, బిజెపి నుంచి సర్పంచ్ గాఒకరు పోటీ పడుతున్నారు. ఈ నెల 17వ తారీకు జరగబోయే సర్పంచ్ ఎన్నికల ప్రచారం లో భాగంగా సర్పంచ్ గా తనను గెలిపిస్తే సొంత నిధులతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంబంధించి ప్రజలకు హామీ ఇస్తూ హంగు ఆర్భాటాలు లేకుండా సైలెంట్ గా ఇంటింటికీ తిరుగుతూ కేవలం సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమకు ఓటు వేసి గెలిపించాలనిఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు స్వతంత్ర అభ్యర్థి కొండపల్లి శ్రీనివాసరావు. 12 హామీల మెనఫెస్టో ని 100 రూపాయల బాండ్ పేపర్ పైన రాసి గ్రామం లో ఇంటి ఇంటికి ప్రచారం చేయడం తో పాటుగా ఇటీవల వందలాదిమంది ప్రజలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి ఎన్నికల్లో తమకు సహకరించాల్సిందిగా అభ్యర్థించారు. ఇదే సందర్భంలో ప్రజలసమక్షంలో 12 హామీల ను వివరించండం తో ప్రజల నుండి మంచి స్పందన లభించినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. పంటలను నాశనం చేస్తూ సంవత్సరాలుగా రైతులను ఇబ్బంది పెడుతున్న కోతుల సమస్యను ఏంత ఖర్చైనా పెట్టి శాశ్వతంగా పరిష్కరిస్తానని ఆయన 100 రూపాయల బాండ్ పేపర్ పై మొదటి హామీతోనే రైతుల్లో విశేష స్పందన వస్తుంది. అలానే పేద కుటుంబాల ఆడపిల్లల పెళ్లికి రూ. 25,116 సహాయం, గృహ ప్రవేశాలకు రూ. 10,116, ప్రసవాలకు ఆర్థిక అండ వంటి హామీలతో, ఇంకా మరికొన్ని హామీలను ఇస్తూ ఓటర్లను ఆకట్టుకునే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామంలోని వ్యవసాయ కూలీలకు, ముఠాలకు ప్రమాద భీమా, ఇన్సూరెన్స్ సదుపాయాలు స్వంత నిధులతో అందిస్తానని,అదే విధంగా అత్యవసర వైద్య చికిత్స కోసం అవసరమైన వారికి ఆర్థిక సాయం, గ్రామ చెరువుల పూడికతీత, కాలువల మరమ్మత్తులు, సాగునీటి అందుబాటును పెంచేందుకు నాగార్జునసాగర్ నీటిని గ్రామ చెరువులకు మళ్లించే లక్ష్యసాధన వినాయక చవితి, దసరా వేడుకలకు ఉచిత విగ్రహాలు, క్రైస్తవ చర్చీలకు క్రిస్మస్ సహాయం, ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా వంటి మెనిఫెస్టో తో ఉన్న 100 రూపాయాల బాండ్ పేపర్ ఇప్పుడు ఆ గ్రామంలో హాట్ టాపిక్ గా మారింది. బాండ్ పేపర్ లో ఇచ్చిన 12 హామీలే కాకుండా విపత్తులు వచ్చినప్పుడు పేద ప్రజలకు అండగా ఉంటాను అని వారి వారి అవసరాల బట్టి అదుకుంటా అని హామీ ఇస్తున్నారు. అంతేకాక ప్రతి నెలా గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ చేస్తానని ఆ గ్రామానికి వరాల జల్లు కురిపించారు .ఓటర్ల కొండపల్లి శ్రీనివాస రావు వైపు మొగ్గు చూపుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు, పుర ప్రముఖులు, గ్రామస్తులు గ్రామంలోని ప్రధాన సెంటర్లలో చర్చించుకుంటున్నారు.



### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతోనే గుండాల మండల

# అభివృద్ధి సాధ్యం

**గుండాల, డిసెంబరు 14(జనంసాక్షి)**
గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గుండాల మండలంలో పర్యటించారు.గుండాల మండలంలోని కాచనపల్లి, శెట్టుపల్లి,శంభునిగూడెం,లింగగూడెం గ్రామ పంచాయతీలో పర్యటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సవ్యంగా అందాలంటే ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజల ప్రభుత్వం గా ఉందని,ప్రజలందరూ దీన్ని గమనించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.కాచనపల్లిలో బోడ వెంకట్రావు, శెట్టుపల్లి డిల్లీ వసంతరావు, శంభూనిగూడెంలో ఈసం సుమలత, లింగగూడెంలో కుంజ క్రిష్ణ, రోళ్లగడ్డ దుగ్గి జ్యోతి లను అత్యధిక మెజార్టీతో గెలిపించాని ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఖదీర్, ధార అశోక్,మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.